క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

మద్దిరాల : సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిదని ఎమ్మెల్యే సామేల్ అన్నారు. ముకుందాపురం గ్రామానికి చెందిన స్వరూపకు రూ.32వేలు, డి.సైదమ్మకు రూ.12వేలు, కుక్కడం గ్రామానికి చెందిన బొమ్మర స్వరూపకు రూ.60వేలు, శిలివేరు ఎల్లయ్యకు రూ.30వేల చొప్పున మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు, డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, జిలా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు అనురాధ కిషన్‌రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరధర్‌రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, పచ్చిపాల వెంకన్న పాల్గొన్నారు.

విద్యార్థులను తప్పకుండా కాలేజీకి పంపించాలి

తిరుమలగిరి : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు వస్తే మెరుగైన ఫలితాలు వస్తాయని తిరుమలగిరి జూనియర్ కళాశాల సీనియర్ అధ్యాపకుడు బాల్తా శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం తిరుమలగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గైర్హాజరు అవుతున్న విద్యార్థుల ఇళ్ల వద్దకు తల్లిదండ్రులతో మాట్లాడారు. విద్యార్థులు కళాశాలకు వెళ్లేటట్లు చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కట్టా దయాకర్, బి.నవీన్, మహేందర్ పాల్గొన్నారు.

బీసీల సంక్షేమానికి కాంగ్రెస్ అధిక ప్రాధాన్యం

అర్వపల్లి : బీసీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని రేఖ చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు డాక్టర్ బోయలపల్లి రేఖ అన్నారు. అర్వపల్లిలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. బీసీలకు కులగణన ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన న్యాయం జరుగుతుందని, అలాగే బడ్జెట్‌లో నిధుల కేటాయింపు పెరుగుతుందని చెప్పారు. ఎమ్మెల్సీ కవిత రాజకీయ లబ్ధికోసం బీసీ డిక్లరేషన్ పేరుతో మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బీసీలకు అన్యాయం జరిగిందని పేర్కొన్నారు.

దళితుడిపై దాడికి పాల్పడిన పోలీసులను శిక్షించాలి

అర్వపల్లి : నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నూతనకల్‌లో అకారణంగా రాము అనే దళితుడిని పోలీసులు స్టేషన్‌కి తీసుకెళ్లి దాడికి పాల్పడటం శోచనీయమని పూలే, అంబేడ్కర్ ఆశయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఈదురు వీరపాపయ్య అన్నారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం బాధిత కుటుంబానికి రూ. 10లక్షల పరిహారాన్ని అందించాలని కోరారు.

చెక్‌డ్యాం నిర్మాణానికి స్థల పరిశీలన



చెక్‌డ్యాం నిర్మాణం కోసం కొలతలు తీసుకుంటున్న ఉపాధిహామీ అధికారులు

అర్వపల్లి : జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా అర్వపల్లి శివారులో చెక్‌డ్యాం నిర్మాణం కోసం శుక్రవారం ఉపాధిహామీ పథకం అధికారులు స్థలాన్ని గుర్తించి కొలతలు తీసుకున్నారు. వర్షపు నీళ్ల వృథా కాకుండా అడ్డుకట్ట వేయడానికై ఉపాధిహామీ పథకంలో సుమారు రూ.5.80 లక్షలతో చెక్‌డ్యాంను నిర్మించనున్నట్లు మండల ఏపీఓ చిలుక ఉపేందర్ తెలిపారు. త్వరలో పనులు ప్రారంభిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈసీ నగేష్, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లయ్య పాల్గొన్నారు.

కొనసాగుతున్న ధనుర్మాస పూజలు



అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం దేవాలయంలో పూజలు చేస్తున్న మహిళలు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం మహిళలు మంగళహారతులతో వచ్చి గోదాదేవికి కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తి గీతాలు ఆలపించి పారాయణం పఠించారు. అర్చకులు 19వ పాశురాన్ని పఠించి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రాంబాబుఅయ్యంగార్, పవన్‌కుమార్, భక్తులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో భక్తులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారి కాటూరి రామాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి

సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లోని గ్రామాల్లో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సంఘాలు, పార్టీల నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మహిళా ఉపాధ్యాయులను, అధ్యాపకులను సన్మానించారు.

– సాక్షి నెట్‌వర్క్



తుంగతుర్తిలో సావిత్రి బాయి పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సామేల్, తదితరులు



సూర్యాపేట టౌన్ : మహిళా అధ్యాపకులను సన్మానిస్తున్న జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల సిబ్బంది, పాల్గొన్న విద్యార్థులు



తుంగతుర్తి : రావులపల్లి పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న డాక్టర్ లింగమూర్తి



తుంగతుర్తి : సావిత్రి బాయి పూలే విగ్రహానికి పూలమాల వేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



సూర్యాపేట : టీచర్స్ కాలనీలో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



మద్దిరాల జెడ్పీహెచ్‌ఎస్‌లో ఉపాధ్యాయురాలుని సన్మానిస్తున్న ఎమ్మెల్యే



సూర్యాపేటటౌన్ : నివాళులర్పిస్తున్న బీసీ విద్యార్థి సంఘం నాయకులు



సూర్యాపేట టౌన్ : నివాళులర్పిస్తున్న పీడీఎస్‌ఎఫ్ నాయకులు



భానుపురి : చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



భానుపురి : గ్రంథాలయంలో నివాళులర్పిస్తున్న నాయకులు



సూర్యాపేట : చందన విద్యాసంస్థలో చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిబ్బంది



తిరుమలగిరి : చౌరస్తాలో నివాళులర్పిస్తున్న నాయకులు



పెన్‌పహాడ్ : గాజులమల్కాపురం జెడ్పీహెచ్‌ఎస్‌లో..



చివ్వెంల : నివాళులర్పిస్తున్న సంకినేని, నాయకులు



పెన్‌పహాడ్‌లో నివాళులర్పిస్తున్న శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ చెరుకు ఏకలక్ష్మి



సూర్యాపేట : నివాళులర్పిస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు



నూతనకల్ : నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



ఆత్మకూర్(ఎస్) : మహిళా ఉపాధ్యాయులకు సన్మానం..



చివ్వెంల : మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సహ ఉపాధ్యాయులు



భానుపురి : నివాళులర్పిస్తున్న పీడీఎస్‌యూ నాయకులు



అర్వపల్లి : కొమ్మాలలో..



నాగారంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో..



అర్వపల్లి : కోమటిపల్లిలో ఉపాధ్యాయురాలు సృజనను సన్మానిస్తున్న ఎంపీడీఓ, తదితరులు

వ్యవసాయ రంగం అభివృద్ధే లక్ష్యం



ఎమ్మెల్యే సామేల్‌కు రైతు, ఎద్దుల బండి చిత్రపటాన్ని బహూకరిస్తున్న మాజీ ఎంపీటీసీ

తుంగతుర్తి : వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే సామేల్ అన్నారు. శుక్రవారం తిరుమలగిరిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా మాజీ ఎంపీటీసీ రేగటి రవి ఎమ్మెల్యేకు రైతు, ఎద్దుల బండి చిత్రపటాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్ నాయకులు సుంకరి జనార్ధన్, వెంకటరెడ్డి, నల్లు రామచంద్రారెడ్డి, వెంకటేష్, సృజన్, ప్రవీణ్‌రెడ్డి పాల్గొన్నారు.

క్రీడల ప్రారంభోత్సవానికి ఆహ్వానం

నాగారం : నాగారం మండల కేంద్రంలో శనివారం క్రాంతి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ఉమ్మడి నల్లగొండ క్రికెట్ క్రీడోత్సవాలను ప్రారంభించేందుకు హాజరుకావాలని శుక్రవారం తుంగతుర్తి ఎమ్మెల్యే సామేల్‌ను యువజన సంఘం నాయకులు హైదరాబాద్‌లో కలిసి ఆహ్వానపత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రాంతి యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు విక్రమ్, ఉపేందర్, చంద్రశేఖర్, గిరి, శివ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం

అర్వపల్లి : మండల పరిధిలోని వేల్పుచర్ల గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి రూ.20లక్షల నిధులు మంజూరు చేయించిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌ను శుక్రవారం గ్రామ నాయకులు కలిసి సన్మానించారు. పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఊట్కూరి రవీందర్, చెరుకు విజయ్, సంపత్, విష్ణు, శైలేందర్, రజినీకాంత్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

అర్వపల్లి : రాష్ట్రంలో ఐటీఐ అర్హత కలిగిన యువతకు ప్రభుత్వ రంగంలో సరైన ఉద్యోగాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఐటీఐ స్టూడెంట్స్ సంఘం రాష్ట్ర నాయకుడు మనుబోతుల శివకుమార్‌యాదవ్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఐటీఐ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు వారి నైపుణ్యాలకు తగిన విధంగా ఉద్యోగాలను భర్తీ చేయకపోవడంతో శిక్షణ పొంది కూడా నిష్ప్రయోజనంగా మారిందని చెప్పారు. ఐటీఐ అర్హత ఉన్నవారికి ప్రత్యేక పోటీ పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలు కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో ఐటీఐ స్టూడెంట్స్ సంఘం నాయకులు దుర్సోజు నవీన్, పులిచర్ల నిఖిల్, రాసాల శివ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఆత్మకూర్(ఎస్) : మండల కేంద్రంలోని కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయంలో పీజీ సీఆర్టీ నర్సింగ్, పీజీ సీఆర్టీ తెలుగు సబ్జెక్టులను తాత్కాలికంగా బోధించుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి ధారాసింగ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పీజీ సీఆర్టీ నర్సింగ్ బోధించుటకు బీఎస్సీ నర్సింగ్ లేదా ఎంఎస్సీ నర్సింగ్ విద్యార్హతగా ఉండాలని, అదేవిధంగా పీజీ సీఆర్టీ తెలుగు బోధించుటకు పీజీ తెలుగు, బీఈడీ విద్యార్హతగా ఉండాలని తెలిపారు. మహిళా అభ్యర్థులు తమ ధ్రువీకరణ పత్రాలతో ఈ నెల 5వ తేదీలోగా మండల విద్యాధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ



సూర్యాపేట టౌన్ : క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ సుధీర్, తదితరులు



తుంగతుర్తిలో క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న టీఎస్‌యూటీఎఫ్ నాయకులు

సూర్యాపేటటౌన్ : తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ యూనియన్ సూర్యాపేట జిల్లా క్యాలెండర్‌ను అమ్మ హాస్పిటల్ ఎండీ డాక్టర్ సుధీర్ శుక్రవారం జిల్లా కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సమాజంలో తల్లిదండ్రుల తర్వాత గురువులదే అత్యున్నతమైన స్థానమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కడపర్తి శ్రీనివాస్ నాయుడు, నాగయ్య, శ్రీనివాస్, ఉపేందర్, సోమగాని రమేష్, విసవరం శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టీఆర్‌టీఎఫ్) క్యాలెండర్, డైరీలను మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ నకిరేకంటి రవి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో టీఆర్‌టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు గులాం జహంగీర్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేసి సమాజ మార్పునకు నాంది పలకాలని ఎంఈఓ రాములు నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో డీటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేపాక లింగయ్య, కాట్ల రవికుమార్, ఇరుగు యాదగిరి, దామళ్ల వెంకన్న, సిద్ధిక్‌పాషా, మురళి, ఎం. చంద్రశేఖర్‌రెడ్డి, సోమయ్య, దేవేందర్, సైదులు, భాగ్యమ్మ, ఆర్. వెంకటేశ్వర్లు, జోషిబుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్ల ఆవిష్కరణ

తుంగతుర్తి : టీఎస్ యూటీఎఫ్ 2025 సంవత్సర క్యాలెండర్లు, డైరీని శుక్రవారం మండల కేంద్రంలో ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి మల్లేపాక రవీందర్, మండడి సూర్యప్రకాశ్, పాలవెల్లి ప్రేమయ్య, పాలకుర్తి ఎల్లయ్య పాల్గొన్నారు.

ఐఏఎల్ క్యాలెండర్ ఆవిష్కరణ

న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తాళ్లపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఐఏఎల్ 2025–క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో న్యాయవాదులు రణధీర్, రాజారాం, సతీష్, ప్రతాప్, రవికుమార్, నాగరాజు, రాజు, గిరిబాబు పాల్గొన్నారు.

ఇంగ్లిష్ భాషా నైపుణ్యం పెంచుకోవాలి



అర్వపల్లి ఎమ్మార్సీలో విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎంఈఓ బాలునాయక్

అర్వపల్లి : ఇంగ్లిష్ భాషా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని ఎంఈఓ బి. బాలునాయక్ కోరారు. ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్సీలో విద్యార్థులకు ఇంగ్లిష్ ఒలింపియాడ్ పరీక్ష, ఉపన్యాస పోటీలను శుక్రవారం ప్రారంభించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఆర్. సైదులు, కోకన్వీనర్ వర్దెల్లి కృష్ణయ్య, ఆంగ్ల ఉపాధ్యాయులు డి. నాగరాజు, ఎం.లక్ష్మీనారాయణ, విమలమ్మ, రెహానాబేగం పాల్గొన్నారు.

ఇంగ్లిష్ ఒలింపియాడ్ ఉపన్యాస పోటీలు

మద్దిరాల : మద్దిరాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు శుక్రవారం ఇంగ్లిష్ ఒలింపియాడ్ ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఎంఈఓ తండు వెంకటనారాయణగౌడ్ బహుమతులను ప్రదానం చేశారు.

జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక

నూతనకల్ : ఇంగ్లిష్ లాగ్వేంజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి ఇంగ్లిష్ ఒలింపియాడ్, ఉపన్యాస పోటీల్లో పెద నెమిల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు మొదటి స్థానం సాధించి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు ఎంఈఓ రాములు నాయక్ తెలిపారు. శుక్రవారం నిర్వహించిన పోటీల్లో పాఠశాలకు చెందిన గడ్డమీది జాహ్నవి మొదటి స్థానం, నూతనకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ధీరజ్ రెండో స్థానంలో నిలిచారని పేర్కొన్నారు. ఉపన్యాస పోటీల్లో సౌమ్య ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంసాపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి ధరావత్ శివయ్య, ఇంగ్లిష్ అసోసియేషన్ కన్వీనర్స్ ఎస్‌కే సిద్ధిక్‌పాషా, చవగాని వెంకయ్యగౌడ్, ఇరుగు సోమయ్య, మల్లయ్య, చింతరెడ్డి రామలింగారెడ్డి, ముప్పాని కృష్ణారెడ్డి, శ్రీశైలం, లక్ష్మీనారాయణ, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో అధిక ఆదాయం



ఆయిల్‌పామ్ తోటను పరిశీలిస్తున్న అధికారులు

అర్వపల్లి : నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్‌పామ్ తోటలను సాగుచేసి అధిక ఆదాయం పొందాలని తుంగతుర్తి డివిజన్ ప్రాంతీయ ఉద్యాన అధికారిణి వి. ప్రమిత అన్నారు. కొత్తగూడెంలో సామ లింగమ్మ అనే మహిళా రైతు వ్యవసాయ క్షేత్రంలో నూతనంగా సాగు చేస్తున్న ఆయిల్‌పామ్ తోటను శుక్రవారం పరిశీలించి మాట్లాడారు. తుంగతుర్తి డివిజన్‌లో ఎక్కువ మొత్తంలో ఆయిల్‌పామ్ తోటలు సాగు అవుతున్నాయని చెప్పారు. ఈ పంటకు కూలి ఖర్చులు తక్కువ అని, కోతుల బెడద ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ ఫీల్డ్ అధికారి అశోక్, క్షేత్ర సహాయకుడు రంగు ముత్యంరాజు, మహేంద్ర ఈపీసీ డ్రిప్ కంపెనీ జిల్లా ప్రతినిధి అఖిల్, రైతులు లింగమ్మ, కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం నాయకుడికి నివాళి

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు చింతల రాములు అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. మృతుడికి ఆ పార్టీ గ్రామ కార్యదర్శి కొమ్ము విజయ్‌కుమార్, మండల కమిటీ సభ్యుడు శిగ వెంకన్న, సీనియర్ నాయకులు చెన్నబోయిన వీరయ్య, పగిడిమర్రి శేఖర్, శిగ శ్రీను, శిగ రవి, బూర్గుల లలిత, మాదగాని లక్ష్మయ్య తదితరులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాములు మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరణ

తిరుమలగిరి : తిరుమలగిరిలో బస్ డిపో ఏర్పాటు చేయాలని బస్ డిపో సాధన సమితి నాయకులు కోరారు. శుక్రవారం తిరుమలగిరిలో కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 5వ తేదీన ఉదయం 10 గంటలకు నిర్వహించే దీక్షను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

సైబర్ నేరాలు, డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ ఐలయ్య

నాగారం : డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్‌ఐ ఐలయ్య అన్నారు. పసునూర్ మోడల్‌స్కూల్‌లో విద్యార్థులకు సైబర్ నేరాలు, డ్రగ్స్, రోడ్డు ప్రమాదాల నివారణపై పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి.చంద్రబాబు, పోలీసు సిబ్బంది శ్రీనివాస్, ఎల్లయ్య, రాము, వీరునాయక్, కళాబృందం ఇన్‌చార్జ్ యల్లయ్య పాల్గొన్నారు.

చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం



సామూహిక అక్షరాభ్యాసంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయుడు సోంబాబు, తదితరులు

నూతనకల్ : అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సోంబాబు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చిల్పకుంట్ల ప్రాథమికోన్నత పాఠశాలలో అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బాలింతలు, గర్భిణులు, చిన్నారులకు అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకొని, ఆరోగ్యవంతంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు బండపల్లి అన్నపూర్ణ, బత్తుల రేణుక, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.